క్లుప్తంగా

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకోడేరు: బంటుమిల్లి, శృంగవృక్షం ఇండస్ట్రీయల్, గొల్లలకోడేరు ఫీడర్‌ల మీద చెట్ల కొమ్మలు తొలగించు నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ బుధవారం తెలిపారు. బంటుమిల్లి, శృంగవృక్షం, పెన్నాడ, పెన్నాడ పాలెం, గొల్లలకోడేరు వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీసీ సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సత్కారం

ఉండి: జిల్లా బీసీ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూ శ్రీనివాస్‌ను బుధవారం పెదపుల్లేరు గ్రామంలో ఘనంగా సత్కరించారు. గ్రామ వెలమ సంఘ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పెద్దింటి చిన్ననాగేశ్వరరావు నివాసం వద్ద నిర్వహించిన సమావేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపారు. వెలమ సంఘ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడి

ఉండి: మండలంలోని కోలమూరులో కోడిపందేలు నిర్వహిస్తున్న సమాచారంపై ఉండి పోలీసులు ఎస్సై కే గంగాధరరావు ఆధ్వర్యంలో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.64,610 నగదు, మూడు కోళ్లు, మూడు మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ఆకివీడు: యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు చెప్పారు. సిద్ధాపురం శివారు నందమిల్లిపాడుకు చెందిన యువతి మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి బుధవారం ఫిర్యాదు చేశారని, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు వివరించారు.

పుల్లల లోడు లారీ బోల్తా

ఉండి: ఉండి మండలం వాండ్రం రోడ్డుపై పుల్లల లోడు లారీ బుధవారం ఉదయం తిరగబడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం ఉండి వైపు నుంచి వాండ్రం వైపుగా వెళుతున్న పుల్లలలోడు లారీ వాండ్రం రైల్వే గేటు దాటిన అనంతరం ఓ గోతిలో పడటంతో అదుపుతప్పి లారీ తిరగబడింది. డ్రైవర్, క్లీనర్‌కు ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ వితరణ

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాధితుడికి మానవత సేవా సంస్థ సభ్యులు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేశారు. బుధవారం మానవత అధ్యక్షులు ముత్యాల శ్రీనివాసు మాట్లాడుతూ పట్టణంలోని బంగారు వారి చెరువుగట్టు ప్రాంతానికి చెందిన జమ్ము సాయి అనే వ్యక్తికి ఊపిరితిత్తుల సమస్య ఉండడంతో నిత్యం ఆక్సిజన్ అవసరమని వైద్యులు సూచించారు. అతని ఆరోగ్య సమస్య తమ దృష్టికి తీసుకురాగా సంస్థ సభ్యులైన బోళ్ల శ్రీనివాసరావు స్పందించి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ముత్యాల రామారావు, రేపూరి సూర్యనారాయణ, విన్నకోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నరసాపురం: పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావులు అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్ పని చేయాలన్నారు. పట్టణంలో అన్ని వార్డుల్లో ప్రాధాన్యతాక్రమంలో రోడ్డు పనులు చేపడుతున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెనుగొండ: స్థానిక ఏఎంసీ డైరెక్టరు జుత్తిగ బాలయ్య కుటుంబాన్ని ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న పరామర్శించారు. బాలయ్య సతీమణి భవానీ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. బుధవారం బాలయ్య కుటుంబాన్ని పెండ్ర వీరన్న పరామర్శించి భవాని చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), సోమరాజు చెరువు సర్పంచ్ దంపనబోయిన రూపాహరి, నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

పాలకొల్లు సెంట్రల్: పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. బుధవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ అందించిన 100 మొక్కలను నాటారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలను పెంచాలని అన్నారు. లయన్స్ డాక్టర్ ఎం.జోగిరెడ్డి, సీహెచ్ సతీష్‌కుమార్, ఎన్.శైలజ, ఎస్.సుబ్బారావు, కె.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోండి
- ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


గవరపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


పాలకోడేరు: శృంగవృక్షంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్


కాళ్ల: జక్కరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


ఆకివీడు: చెరుకుమిల్లిలో బీపీ పరీక్ష చేయించుకుంటున్న ఎంపీపీ జయలక్ష్మి

వీరవాసరం: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య రంగానికి అధికప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. వీరవాసరం మండలం కొణితివాడ గ్రామ పంచాయతీ పరిధిలోని గవరపాలెంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 3,500 వ్యాధులకు పైగానే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు వైద్యాన్ని మరింతగా దగ్గర చేసేందుకు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి స్థానికంగానే ప్రజలకు వైద్య సేవలందిస్తున్నట్టు తెలిపారు. ముందుగానే ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఈ శిబిరాలలో ఉచితంగా వైద్య సేవలు, అవసరమైన మందులు అందజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

డాక్టర్ అవతారమెత్తిన ఎమ్మెల్యే శ్రీనివాస్

గవరపాలెంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అక్కడున్న ప్రజలతో మాట్లాడి వారికి ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లిబాబు, సర్పంచ్ బీశెట్టి లక్ష్మి, ఎంపీటీసీ నాగరాజు పద్మకళ, పెంటకోటి సైదేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, కడలి ధర్మారావు, గూడూరి ఓంకార్, మానుకొండ ప్రదీప్‌కుమార్, బీశెట్టి కోటేశ్వరరావు, మళ్ల శివ, గోవిందు, కర్రి రవికుమార్, కె.జ్యోతి, సుజాత రాణి, ఆరోగ్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

పాలకోడేరు: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు పేర్కొన్నారు. బుధవారం శృంగవృక్షంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. పేదలు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, దీనిని ప్రజల్లోకి వైద్య సిబ్బంది, వలంటీర్లు అధికారులు తీసుకువెళ్లాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని వైద్య సేవలు పొందాలని కోరారు. అనంతరం వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్టు అధికారి సుగుణరాజు పరిశీలించారు. సర్పంచ్ జంగం సూరిబాబు, వైస్ ఎంపీపీ శోడదాసి నరేష్, పార్టీ మండల కన్వీనర్ కటిక శ్రీదేవి, సొసైటీ అధ్యక్షుడు గెద్దం జోషి, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, పెన్మెత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, గునుపూడి పాండురంగారావు, బొక్కా రాంబాబు, మల్లుల సూర్యకళ, భూపతిరాజు వంశీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

జక్కరంలో...

కాళ్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాతపాటి యుగంధర్ వర్మ, ఉప సర్పంచ్ కూచంపూడి పద్మావతి లక్ష్మీపతి రాజు అన్నారు. కాళ్ల మండలం జక్కరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు గులాబ్ రాజ్‌కుమార్, ఎస్ సునీల్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఎంపీటీసీ వేగేశ్న సూర్యనారాయణరాజు, పంచాయతీరాజ్ రమేష్ బాబు, కార్యదర్శి జమాల్, వీఆర్వో బాబి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

ఆకివీడు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను తయారుచేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల పరిషత్ అధ్యక్షురాలు కఠారి జయలక్ష్మి చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, సర్పంచ్ నందమూరి ప్రకాశం కోరారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మంతెన సీతారామరాజు(సుభీ), సొసైటీ మాజీ అధ్యక్షుడు దాట్ల బోసురాజు, మంతెన సునీల్ వర్మ, వైస్ ఎంపీపీ సైదాల సూర్యనారాయణమూర్తి, ఎరిచర్ల సాంబర్లిన్, ఎస్కే. హుస్సేన్, సాల్మన్‌రాజు, కురెళ్ల మాణిక్యాలరావు, ఎంపీడీఓ కందుల వాణి, వైద్యులు మెహరున్నీసా బేగం, సీహెచ్ఓ ప్రసాద్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ ప్రిన్సిపాల్‌గా మురళీకృష్ణంరాజు


ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజును అభినందిస్తున్న ఎస్వీ రంగరాజు

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల పాలకవర్గం ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు డైరెక్టర్, ప్రిన్సిపాల్‌ను అభినందించారు. కళాశాల అధ్యక్షుడు సాగి ప్రసాదరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వివిధ విభాగాల బాధ్యులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జగపతి రాజు, మురళీ కృష్ణంరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు

సాక్షి, భీమవరం: రంగస్థల కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డులకు జిల్లాలోని కళాకారులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సీతారాంప్రసాద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల దరఖాస్తులు పూర్తి చేసి అధికారులకు అందించే కార్యక్రమం చేపట్టామని అర్హులందరూ ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబరు, బ్లడ్ గ్రూపు, ఈ మెయిల్ ఐడీ, ప్రదర్శనల ఫొటో, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకుని భీమవరంలోని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో 5వ తేదీ సంప్రదించవచ్చన్నారు. దరఖాస్తులను సమాచార శాఖకు ఈనెల 7వ తేదీ లోపు అందజేయాలని సీతారాంప్రసాద్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్: 73827 29337 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన

- సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


గవరపాలెంలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలనను తెచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే అత్యుత్తమ జననాయకుడిగా నిలిచారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం కొణితివాడ 2 గవరపాలెంలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సేవలు అందించాలంటే ఇంటి ముంగిటకే పాలన తీసుకెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారని వీరందరినీ సచివాలయ వ్యవస్థకు అనుసంధానం చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ అయ్యేవిధంగా పారదర్శక పాలన అందిస్తున్నారని అన్నారు. దేశంలోనే ఒక వినూత్న పాలనతో ప్రజలకు మేలు జరిగే విధంగా పాలన చేస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు 600 పైగానే హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదని గుర్తు చేశారు. ప్రజలంతా జగన్ వైపే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.సచివాలయ భవనానికి స్థలం దానంగా ఇచ్చిన దాతల కుటుంబ సభ్యులైన బీశెట్టి కోటేశ్వరరావు, సోదరులు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, బీశెట్టి లక్ష్మి, ఎంపీటీసీ నాగరాజు పద్మకళ, పి.సైదేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, కడలి ధర్మారావు, గూడూరి ఓంకార్, స్వామి నాయుడు, కె.జ్యోతి, ఎం. సుందరరాజు, కర్రి రవికుమార్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రాట పూజ


స్థానిక మాదివాడలో ఉత్సవాలకు రాట పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు

ఆకివీడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక మాదివాడలో శ్రీ కృష్ణదేవరాయ యూత్ ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాట పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్ని యువత వైభవంగా నిర్వహిస్తుందని చెప్పారు. మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్ మాట్లాడుతూ ఉత్సవాలు జరిగే ప్రాంతంలో గతంలో ఉన్న స్థల వివాదాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్శింహారాజు పరిష్కరించి ఉత్సవాల ఏర్పాటుకు సహకరించారని చెప్పారు. ఈ సందర్భంగా పీవీఎల్‌కు కృష్ణదేవరాయ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు మోటుపల్లి రామాంజనేయులు, బుద్దన శ్రీను, పెరికల మంగయ్య నాయుడు, తోట సురేష్, రామకృష్ణ, సుంకర శ్రీను, అత్తిలి శ్రీను, కేశిరెడ్డి శ్రీను, కోడేటి వాసు, సత్తినేటి మణికంఠ, ప్రసాద్, తేజ పాల్గొన్నారు.

మహిళలను కించపరచడం టీడీపీ నేతలకు అలవాటు

రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత


కొర్రపాటి అనిత

ఉండి: మహిళలను కించపరచడం టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు వారి నాయకులందరికీ వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొర్రపాటి అనిత బుధవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. మాజీ మంత్రిగా ఉండి రాష్ట్ర మంత్రి రోజాను నోటికొచ్చినట్టు మాట్లాడిన బండారు సత్యనారాయణను మహిళలంతా తరిమికొట్టాలని, అప్పుడే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయాలనుకునే మానవమృగాలకు బుద్ధి వస్తుందని అన్నారు. తెలుగింటి ఆడపడుచులు అంటూ రాగాలు తీస్తున్న టీడీపీ నాయకుల బండారం బయటపడిందన్నారు. మహిళను కనీస గౌరవం ఇవ్వలేని వారిని రాజకీయాల నుంచి శాశ్వతంగా తరిమికొట్టాలన్నారు. గతంలో చంద్రబాబు ప్రోద్బలంతో ఓ మహిళా అధికారిని అత్యంత దారుణంగా కొట్టి అవమానపరచారని ఆపై ఆమెదే తప్పంటూ చంద్రబాబు మరింతగా ఆమెను కించపరచారని గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఇస్తున్న గౌరవాన్ని చూసి టీడీపీ నాయకులందరూ నేర్చుకోవాలన్నారు. మహిళల పేరున సంక్షేమ పథకాలు అందించడంతో పాటుగా వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలను కించపరుస్తున్న వారిని తరిమికొట్టి జగనన్నకు మహిళలంతా జై కొట్టాలని అనిత కోరారు.

కోడి పందేలపై దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రూరల్ సీఐ వై. సత్యకిషోర్ నాగిడిపాలెం శివారులో కోడి పందేలు ఆడుతున్నారన్న సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి 8 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,190 నగదు, 4 కోడి పుంజులు, 8 సెల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్లు, 2 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ ఎస్సై బి. మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సాక్షి, భీమవరం: భీమవరం డి1 సెక్షన్ పరిధిలో గల 11 కేవీ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం, చెట్ల కొమ్మలు తొలగించేందుకు 6వ తేదీ శుక్రవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ బుధవారం తెలిపారు. నర్సయ్య అగ్రహారం, కుముదవల్లి రోడ్డు, ఎఫ్‌సీఐ కాలనీ ఏరియా, నాగేంద్ర స్వామి టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, ఏఆర్‌కేఆర్ స్కూల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

బాలికలకు రక్షణ కల్పించాలని వినతి


భీమవరంలో డీఎస్పీ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థినులు

సాక్షి, భీమవరం: బాలికలపై జరుగుతున్న హత్యాచారాలను ఖండిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం భీమవరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం డీఎస్పీ బండారు శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర మహిళా కో–కన్వీనర్ మందా పరమగీత, జిల్లా కన్వీనర్ కాయిత డిన్ను చందు మాట్లాడుతూ ఇటీవల అనేక మంది బాలికలపై హత్యాచారాలు పెరిగాయి. ఆయా కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాల వద్ద దిశా పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని, బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు కళాశాల విద్యార్థులతోపాటు ఏబీవీపీ నగర సహాయ కార్యదర్శి పి ప్రశాంత్, నగర ఉపాధ్యక్షుడు మని వెంకటరాయుడు, తేజ, విజయ్, పవన్ పాల్గొన్నారు.

ఢిల్లీలో మీడియాపై దాడులు అమానుషం

సాక్షి, భీమవరం: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో మీడియా కార్యాలయాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం భీమవరంలోని సీపీఎం కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంతెన సీతారామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలోనే ఫాసిస్టు తరహా దాడిని ఇప్పటివరకూ చూడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని కొన్ని న్యూస్ చానల్స్, పత్రికా ఆఫీసులపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ని ఉపయోగించి దాడులు చేసి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ప్రతిపక్షాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ వాదులపైన అప్రజాస్వామికంగా ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షా దాడులు చేయించడం అవివేకమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి బలరాం, సీహెచ్ బాబూరావు, జేఎన్‌వి.గోపాలన్ కేతా గోపాలన్ బి వాసుదేవరావు, కర్రా నాగేశ్వరరావు, కవురు పెద్దిరాజు, డి కళ్యాణి, పీవీ ప్రతాప్ పాల్గొన్నారు.

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు కొడమంచిలి విద్యార్థి


కొడమంచిలి స్కూల్లో సురేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

పెనుగొండ: రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు కొడమంచిలి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పులిదిండి సురేష్ కుమార్ ఎంపికై నట్లు పాఠశాల పీడీ చిరంజీవి తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. సెప్టెంబర్‌లో పెద తాడేపల్లిలో భారతీయ విద్యాభవన్స్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వాలీ బాల్ సెలక్షన్స్‌లో అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని వివరించారు. ప్రతీ సంవత్సరం పాఠశాలను వాలీబాల్ జట్టుకు కొడమంచిలి నుంచి క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమణారావు, పోలిశెట్టి వనమరాజు పాల్గొన్నారు.

వరి చేల పరిశీలన


గుంపర్రులో వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు

యలమంచిలి: మార్టేరు వరి పరిశోధన సంస్థ, ఉండి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు బుధవారం మండలంలోని గుంపర్రు, కాంబొట్లపాలెం గ్రామాలలో పర్యటించారు. రైతులు సాగు చేసిన ఎంటీయూ 1232, ఎంటీయూ 1212, ఎంటీయూ 1310 పంటలను పరిశీలించి రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. ఈ విత్తనాలు తెగుళ్లకు, వరద ముంపునకు బాగా తట్టుకుంటాయని చెప్పారు. వరి చేలను డాక్టర్ భరతలక్ష్మి, డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వై సతీష్, డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, డాక్టర్ ఎ రాజేష్ పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు జద్దు బదరీనారాయణ, గణపాబత్తుల ఏసుబాబు, కొలుకులూరి రామకృష్ణ, డి.చక్రవర్తి, సీహెచ్ ఏడుకొండలు, ఉలసి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణం అభినందనీయం


మార్టేరు సెంటర్‌లో కృతజ్ఞతాపూర్వక సభ నిర్వహిస్తున్న నాయకులు

పెనుమంట్ర: మార్టేరు సెంటర్‌లో భారతీయ విద్యాభవన్స్ సహకారంతో తమ సొంత నిధులు సైతం వెచ్చించి సెంటర్‌లో ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలతో మూడు బస్ షెల్టర్‌లను నిర్మించి వైఎస్సార్ సెంటర్‌కు నూతనశోభను తీసుకురావడంతో మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ మట్టాకుమా రిరాము, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, ఆధ్వర్యంలో మండలస్థాయి నాయకులు గ్రామస్తులతో కలిసి కృతజ్ఞతా సభను నిర్వహించారు. బుధవారం గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణ రెడ్డి గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కర్రి అనురాధ,గుడిమెట్ల లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సమన్వయ కమిటి సభ్యులు మరో కృతజ్ఞతాపూర్వక సభను నిర్వహించి శ్రీరంగనాథరాజు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.